క్రమ శిక్షణతో చదువుకోవాలి

విద్యార్థికి సర్టిఫికెట్ ఇస్తున్న సీఐ దేవేందర్‌రావు, కరస్పాండెంట్ ఖమ్రుద్దీన్

చెన్నూర్, ఏప్రిల్ 23 : విద్యార్థులు చిన్నప్పటి నుంచే క్రమశిక్షణత, ప్రణాళికతో చదువుకొని ఉన్నతస్థాయికి ఎదగాలని సీఐ దేవేందర్ రావు అన్నారు. చెన్నూర్‌లోని రైజింగ్ సన్ ఇంగ్లిష్ మీడియం పాఠశాల గ్రాడ్యుయేషన్ డే వేడుకలను బుధవారం నిర్వహించారు. అనంతరం మోటివేషనల్ స్పీకర్ వివేక్ విద్యార్థుల తల్లి తండ్రులు, ఉపాధ్యాయుల సమన్వయంపై అవగాహన కల్పించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శలు ఆకట్టుకున్నాయి. కరస్పాంటెండ్ ఖాజా ఖమ్రుద్దీన్, హెచ్ఎం రవి, విద్యార్థుల తల్లి తండ్రులు పాల్గొన్నారు.

హాజీపూర్, ఏప్రిల్ 23 : మండలంలోని ర్యాలీ గ్రామ పంచాయతీ పరిధి బాబానగర్ మండల పరిషత్ ప్రైమరీ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఎంఈవో తిరుపతి రెడ్డి హాజరై, సర్టిఫికెట్లు అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు తుమ్మ వెంకటేశ్, ఉపాధ్యాయురాలు సంగీత, విద్యార్థులతో పాటు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడిలోనే నాణ్యమైన విద్య

తాండూర్, ఏప్రిల్ 23 : ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని బారెపల్లి పాఠశాల హెచ్ఎం మాసాడి శ్రీరాములు అన్నారు. బుధవారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. విద్యార్థుల ప్రగతిని తల్లిదండ్రుల సమక్షంలో సమీక్షించి, ప్రోగ్రెస్ కార్డులు అందజేశారు. ఐదోతరగతి పూర్తిచేసిన విద్యార్థులందరికీ బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు గ్రామపెద్దలు, తదితరులు పాల్గొన్నారు. అలాగే అచ్చలాపూర్ పాఠశాలలో ఎంఈవో మల్లేశం పాల్గొని, విద్యార్థులకు ప్రతిభా ధ్రువపత్రాలు అందజేశారు.

నెన్నెల, ఏప్రిల్ 23 : మండలంలోని గంగారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఐదో తరగతి విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు, బహుమతులు అందజేశారు.

అటవీ శాఖ అదుపులో వేటగాళ్లు!

కోటపల్లి, ఏప్రిల్ 22 : ప్రాణహిత కృష్ణ జింకల అభయారణ్యంలో వణ్యప్రాణుల వేటకు వచ్చిన వేటగాళ్లు అటవీ శాఖ అధికారులకు చిక్కినట్లు తెలిసింది. పెద్దపల్లి జిల్లా నుంచి ఓ టీం కోటపల్లి మండలంలోని ప్రాణహిత, గోదావరి తీరంలోకి వస్తూ నీళ్లు తాగేందుకు వస్తున్న వణ్యప్రాణులను వేటాడుతున్నట్లు సమాచారం. తాజాగా మూడు రోజుల క్రితం ప్రత్యేక వాహనాల్లో వచ్చిన వేటగాళ్లు వేట కుక్కల సాయంతో వలలతో మూడు అడవి పందులను వేటాడగా, అధికారులను చూసి పారిపోయారు. అందులో ముగ్గురిని పట్టుకున్నారు. వేటాడిన వణ్యప్రాణులను స్వాధీనం చేసుకున్నా, అటవీ అధికారులు రాజకీయ నాయకుల ఒత్తిళ్ల కారణంగా కేసు పక్కదారి పట్టించాలని చూస్తున్నట్లు తెలుస్తున్నది. పెద్దపల్లికి చెందిన కీలక నేత అటవీ అధికారులకు టచ్‌లోకి రావడంతో కేసు విషయాలు బయటకు పొక్కకుండా అధికారులు జాగ్రత్తపడుతున్నట్లు సమాచారం. కాగా, ఈ విషయమై కోటపల్లి రేంజర్‌ను వివరణ కోరేందుకు ప్రయత్నించగా, ఫోన్ లిఫ్ట్ చేయలేదు. సెక్షన్ ఆఫీసర్ జావేద్‌ను ఫోన్ ద్వారా సంప్రదించగా, వేటగాళ్లను పట్టుకున్న మాట వాస్తవమని, కేసు విచారణ కొనసాగుతున్నదని చెప్పారు.

మంచిర్యాల అర్బన్ : కొవ్వొత్తులతో ర్యాలీ తీస్తున్న ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు

కాగజ్‌నగర్‌లో వివిధ సంఘాల నాయకులు..

తాండూర్‌లో హిందూ సంఘాల ప్రతినిధులు..

ఉగ్ర దాడి హేయమైన చర్య

మంచిర్యాల అర్బన్, ఏప్రిల్ 23 : జమ్ము కాశ్మీర్‌లోని పహల్గాంలో 27 మంది అమాయక పర్యాటకులను ఉగ్రవాదులు కాల్చిచంపడం హేయమైన చర్యల అని మంచిర్యాల జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బండవరం జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రాణాలు కోల్పోయిన వారికి శ్రద్ధాంజలి గడించారు. ఉగ్రవాదులు ప్రత్యేకంగా కులం, మతం అడుగుతూ అమానూషంగా హతమార్చిన ఘటన దేశ మనుగడను ప్రశ్నించేలా కలచివేసిందన్నారు. బార్ అసోసియేషన సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు. జిల్లా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఐబీ చౌరస్తాలో కొవ్వొత్తుల ర్యాలీ తీశారు. టీజీఎంసీ మెంబర్ అండ్ స్టేట్ ఇతికల్ కమిటీ సభ్యుడు ఎగ్గెన శ్రీనివాస్, మంచిర్యాల అధ్యక్షుడు పూజారి రమణ, జనరల్ సెక్రటరీ విశ్వేశ్వర్ రావు, ట్రెజరర్ స్వరూపరాణి, మంచిర్యాల వైద్యులు పాల్గొన్నారు.

దండేపల్లి, ఏప్రిల్ 23 : జమ్ముకాశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడికి నిరసనగా మండల కేంద్రంలో గాంధీ విగ్రహం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు స్థానికులు కొవ్వొత్తుల ర్యాలీ తీశారు. నాయకులు ఉన్నారు.

కాగజ్‌నగర్, ఏప్రిల్ 23 : కాగజ్‌నగర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో వివిధ సంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ తీశారు. ఎస్ఎఫ్ఐ, టీఎస్ యూటీఎఫ్, ఎస్సీ, ఎస్టీ టీఎఫ్ తెలంగాణ, ఏఐఏడబ్ల్యూ, ఏఐడీబ్ల్యూఏ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

తాండూర్, ఏప్రిల్ 23 : తాండూర్ మండల కేంద్రంలో ఐబీ అండర్ బ్రిడ్జి శివాజీ చౌక్‌లో హిందూ సంఘాల ప్రతినిధుల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ తీశారు. హిందూ సంఘాల ప్రతినిధులు పులగం తిరుపతి, చిలుముల శ్రీకృష్ణదేవరాయలు, దూడపాక భరత్ కుమార్, శంకర్ గౌడ్, యంగర్ తుకారం, పాగిడి చిరంజీవి, విజయ్ కుమార్, రాచర్ల సురేశ్, పుట్ట కుమార్, కోమండ్ల శ్రీనివాస్, సిద్ధం మల్లేశ్, ఏముర్ల ప్రదీప్, మామిడి విగ్నేశ్, ఆవుల చందు, దుర్గ చరణ్, తొగరి శ్రీనివాస్, కోట నవీన్, పుటూరి నరేశ్, ఆనంద్, నరేశ్, పల్లె రాజు, సంతోష్, మల్లేశ్, తదితరులు పాల్గొన్నారు.

రెబ్బెన, ఏప్రిల్ 23 : మండల కేంద్రంలో వివిధ పార్టీలు, సంఘాల నాయకుల కొవ్వొత్తులతో ర్యాలీ తీశారు. నాయకులు, కార్యకర్తలు, బజరంగ్‌దళ్ సభ్యులు, హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పర్యాటకులను ఉగ్రవాదులు కాల్చిచంపడాన్ని టీబీజీకేఎస్ తీవ్రంగా ఖండిస్తుందని బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షుడు మల్రాజు శ్రీనివాసరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దొంగచాటుగా వచ్చి ఒక్కొక్కరినీ పేరు అడుగుతూ, ఐడీకార్డులు చుసి మరి చంపడం దుర్మార్గపు చర్యగా భావిస్తున్నట్లు స్పష్టం చేశారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.

రైతులు అవగాహన కలిగి ఉండాలి

కాసిపేట, ఏప్రిల్ 23 : భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి నూతన ఆర్‌వోఆర్ చట్టంపై రైతులు అవగాహన కలిగి ఉండాలని మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. కాసిపేట మండల కేంద్రంలోని ముత్యంపల్లి రైతు వేదికలో బుధవారం తహసీల్దార్ భోజన్న అధ్యక్షతన భూ భారతిపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు అదనపు కలెక్టర్ సభావత్ మోతీలాల్, బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణతో కలిసి హాజరయ్యారు. సహకార చైర్మన్ నీలా రాంచందర్, మాజీ జడ్పీటీసీ రౌత్ సత్తయ్య, సపాట్ శంకర్, రత్నం ప్రదీప్, మైదం రమేశ్, పలువురు అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఇక్కడ సీపీఎం జిల్లా కార్యదర్శి సంకె రవి మాట్లాడుతూ.. భూ భారతిలో భూ సమస్యల పరిష్కారానికి అనేక లోపాలున్నాయని, సవరించాలని కోరారు.

సీనియర్ అసిస్టెంట్‌పై కేసు నమోదు చేయాలి

కాసిపేట శివారులోని 14, 14/3 సర్వే నంబర్‌కు సంబంధించిన భూ విషయమై తహసీల్ కార్యాలయంలో సమాచారం అడిగితే ఇవ్వకుండా కులం పేరుతో ధూషించిన సీనియర్ అసిస్టెంట్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని అంబేద్కర్ సేవా జిల్లా అధ్యక్షుడు నగురారపు సుమన్ కోరారు. ఈ మేరకు కలెక్టర్ కుమార్ దీపక్‌కు వినతిపత్రం అందించారు.

మందమర్రి రూరల్, ఏప్రిల్ 23 : మండలంలోని సంక్రోన్‌పల్లి రైతు వేదికలో అదనపు కలెక్టర్ మోతీలాల్‌తో కలిసి కలెక్టర్ హాజరయ్యారు. ఆర్డీవో శ్రీనివాసరావు, తహసీల్దార్ సతీష్‌కుమార్, ఎంపీడీవో రాజేశ్వర్, చెన్నూర్ ఏడీఏ బానోత్ ప్రసాద్, మండల ప్రత్యేకాధికారి అనిత, మండల వ్యవసాయాధికారి కిరణ్మయి, ఏఈవోలు ముత్యం తిరుపతి, కనకరాజు, మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగం, ఆర్ఐ గణపతి పాల్గొన్నారు.

చింతలమానేపల్లి, ఏప్రిల్ 23 : భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం భూ భారతి ఆర్‌వోఆర్ నూతన చట్టాన్ని తీసుకువచ్చిందని కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. బాలాజీ అనుకోడ రైతు వేదికలో భూ భారతి ఆర్‌వోఆర్ చట్టంలో హక్కులు, అంశాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. అదనపు కలెక్టర్ డేవిడ్, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఎమ్మెల్సీ దండే విఠల్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసరావు, తహసీల్దార్ ధవ్లత్, ఎస్ఐ ఇస్లావత్ నరేశ్, రెవెన్యూ, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

బెజ్జూర్, ఏప్రిల్ 23 : బెజ్జూర్ మండల కేంద్రంలో గిరిజనవాడలో సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లాతో కలిసి కలెక్టర్ పర్యటించారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో భూ భారతిపై రైతులకు అవగాహన కల్పించారు. మండల కేంద్రంలోని గిరిజన కుటుంబంలో అధికారులతో కలిసి భోజనం చేశారు. తహసీల్దార్ భూమేశ్వర్, రెవెన్యూ సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కుంగిన కేకే 5ఏ గని ఏయిర్ షాఫ్ట్

మందమర్రి, ఏప్రిల్ 23 : మందమర్రి ఏరియాలో మూతపడిన కేకే 5ఏ గని ఏయిర్ షాఫ్ట్‌లో మట్టి కుంగిపోయింది. సుమారు పది మీటర్ల లోతు పెద్ద వ్యవసాయ బావి లాంటి గోతి ఏర్పడింది. ఈ గని నుంచి శంకర్‌పల్లి గ్రామం వెళ్లే దారి మధ్యలో హరితహారంలో భాగంగా సింగరేణి యాజమాన్యం ఏర్పాటు చేసిన మంకీ ఫుడ్‌కోర్ట్ సమీపంలో మంగళవారం గుంతను గమనించిన సింగరేణి ఉద్యోగులు అధికారులకు సమాచారం అందించారు. అధికారులు పరిశీలించి, పూడ్చే పనులు చేపట్టారు. గనిలో బొగ్గు ఉత్పత్తి జరిగిన సమయంలో ఈ ఏయిర్ షాఫ్ట్ 66 మీటర్ల లోతు, ఐదున్నర మీటర్ల వెడల్పు కలిగి ఉండేది. బొగ్గు నిల్వలు పూర్తవడంతో గనిని మూసివేసే క్రమంలో అప్పటి అధికారులు మట్టి నింపారు. గనిలో బొగ్గు ఉత్పత్తి జరిగినప్పుడు భూ గర్భంలో 1ఏ సీము ఉండేదని, ఆ సమయంలో గని లోపల నిర్మించిన ఫైర్ సీల్ గోడలు పగిలి ఏయిర్ షాఫ్ట్‌లో నింపిన మట్టి కుంగి ఉంటుందని అధికారులు తెలిపారు. గుంతను త్వరితగతిన పూడ్చివేస్తామని పేర్కొన్నారు. ప్రస్తుతం అటువైపు ఎవరు వెళ్లకుండా రక్షణ చర్యలు చేపట్టడం, సెక్యూరిటీ గార్డును నియమించినట్లు తెలిపారు.

కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాట్లు చేయాలి

కాగజ్‌నగర్, ఏప్రిల్ 23 : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాట్లు చేయాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్ డేవిడ్ అధికారులకు సూచించారు. కాగజ్‌నగర్ మండలం వంజిరి రైతు వేదికలో ధాన్యం కొనుగోళ్లపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఎం సివిల్ సప్లయ్ నరసింహరావు, డీఎస్‌వో వినోద్, డీఏవో శ్రీనివాస్, డీసీవో బిక్కు నాయక్, మండలాల ఏవోలు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

లక్షెట్టిపేట ఏప్రిల్ 23 : ఇంటర్‌లో ఫెయిలవడంతో మనస్తాపం చెంది లక్షెట్టిపేట పట్టణంలోని గోదావరి రోడ్డు ప్రాంతానికి చెందిన ఇంటర్ విద్యార్థిని పందిరి అశ్విత (17) ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నదని ఎస్ఐ సురేశ్ బుధవారం తెలిపారు. అశ్విత లక్షెట్టిపేటలోని వాగేశ్వరీ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫస్టియర్ చదువుతున్నది. మంగళవారం ఫలితాల్లో ఇంగ్లిష్ ప్రాక్టికల్స్‌లో ఫెయిల్ అయింది. మనస్తాపంతో ఇంట్లో ఉరేసుకున్నది. తండ్రి భూమయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

బెల్లంపల్లి, ఏప్రిల్ 23 : పట్టణంలోని కాల్‌టెక్స్ జాతీయ రహదారి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మంచిర్యాలకు చెందిన తాడూరి నరేశ్ చారి(36) మృతి చెందినట్లు టూ టౌన్ ఎస్ఐ మహేందర్ తెలిపారు. జాతీయ రహదారిపై నడుచుకుంటూ వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. అక్కడికక్కడే మృతి చెందాడు. తల్లి విజయలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పేకాట స్థావరంపై దాడి

లక్షెట్టిపేట, ఏప్రిల్ 23 : పట్టణంలోని ఉత్కూర్ చౌరస్తా సమీపంలోని నిర్మానుష్య ప్రదేశంలో పేకాట స్థావరంపై బుధవారం పోలీసులు దాడి చేశారు. ఇందులో పేకాట ఆడుతున్న తుమ్మల సునీల్, ఎస్‌కే సనీర్, ఏనుగుల తిరుపతి, గౌరువంతుల ప్రశాంత్, కడమండ్ల శేఖర్, రాచర్ల రాకేశ్, ముప్పు శ్రీధర్, పేరం పోచంను పట్టుకున్నట్లు ఎస్ఐ నరేశ్ తెలిపారు. వారి నుంచి రూ.3,470, ఐదు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

గంజాయి కేసులో ముగ్గురి అరెస్ట్

మంచిర్యాల అర్బన్, ఏప్రిల్ 23 : గంజాయి కేసులో తప్పించుకు తిరుగుతున్న ముగ్గురిని బుధవారం అరెస్ట్ చేసినట్లు మంచిర్యాల టౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్‌రావు తెలిపారు. మంచిర్యాల శ్రీశ్రీ నగర్‌కు చెందిన మాసు శ్రీకర్, రాజీవ్‌నగర్‌కు చెందిన సాగె పవన్, నస్పూర్‌కు చెందిన తోట నితీశ్‌ను రిమాండ్ చేసినట్లు పేర్కొన్నారు.

ఐస్ క్రీం దుకాణంలో తనిఖీ

రెబ్బెన, ఏప్రిల్ 23 : రెబ్బెన మండల కేంద్రంలోని జర్నలిస్టుకాలనీలో గల ఐస్‌క్రీం తయారీ కేంద్రం (దుకాణం)లో ఫుడ్ సేఫ్టీ అధికారులు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఐస్‌క్రీం తయారీలో మోతాదుకు మించి సింథటిక్ ఫుడ్ కలర్ వాడుతున్నట్లు గుర్తించామని అధికారి వాసురాం తెలిపారు. దుకాణానికి అనుమతులు లేకపోవడంతో యజమాని రాహుల్ త్రివేదికి నోటీసులు జారీ చేసినట్లు పేర్కొన్నారు.

స్క్రాప్ చోరీకి విఫలయత్నం

శ్రీరాంపూర్, ఏప్రిల్ 23 : శ్రీరాంపూర్ ఓపెన్‌కాస్ట్‌పై దుండగులు మంగళవారం స్క్రాప్ చోరీకి విఫలయత్నం చేశారు. సాయంత్రం 7 గంటల సమయంలో ఓసీపీలోని ప్రైవేట్ వాటర్ ట్యాంకర్ వాహనంలో ఇనుప సామగ్రి తీసుకువచ్చి ముఖ ద్వారం ఎదుట ఆటోలో లోడ్ చేస్తుండగా, బొలేరో వాహనంలో రౌండింగ్ నిర్వహిస్తున్న స్పెషల్ సెక్యూరిటీ సిబ్బంది గమనించారు. వారిని పట్టుకునేందుకు ఓసీపీ రైల్వే ట్రాక్ వెనుక నుంచి నడుచుకుంటూ వెళ్లగా, గమనించిన దొంగలు ఇనుప సామగ్రి, ఆటోను వదిలి పరారయ్యారు. ఎస్ అండ్‌పీసీ కార్యాలయానికి తరలించారు.

ఒకరి రిమాండ్

తాండూర్, ఏప్రిల్ 23 : తాండూర్ పోలీస్‌స్టేషన్ పరిధి రాజీవ్‌నగర్‌కు చెందిన ఇడిగినాల సుధాకర్‌ను బుధవారం అరెస్టు చేసి, బెల్లంపల్లి జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చినట్లు తాండూర్ ఎస్ఐ కిరణ్‌కుమార్ తెలిపారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసు అధికారిని అడ్డుకున్నందుకు సుధాకర్‌పై కేసు నమోదైంది. ఈ విషయంలో కోర్టు పేషీలకు హాజరుకానందున, వారెంట్ జారీ కావడంతో అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. అనంతరం ఆసిఫాబాద్ సబ్ జైలుకు తరలించినట్లు పేర్కొన్నారు.

ఎస్ఐల బాధ్యతల స్వీకరణ

కెరమెరి/కౌటాల, ఏప్రిల్ 23 : కెరమెరి ఎస్ఐగా మధూకర్, కౌటాల ఎస్ఐగా గుంపుల విజయ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. కెరమెరిలో పనిచేసిన గుంపుల విజయ్‌ను కౌటాలకు.., కౌటాలలో పనిచేసిన ఎస్ఐ మధూకర్‌ను కెరమెరికి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ మేరకు పూర్తి బాధ్యతలు స్వీకరించారు. కెరమెరి ఎస్ఐని జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేశ్ మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఆయన వెంట వైస్ చైర్మన్ రాథోడ్ గోపాల్, మండల చైర్మన్ బానోత్ సుభాష్, వైస్ చైర్మన్ రాథోడ్ అర్జున్, ప్రధాన కార్యదర్శి జాదవ్ రమేశ్, సహాయ కార్యదర్శి రాథోడ్ ఆత్మారాం ఉన్నారు.

జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా వీరయ్య

మంచిర్యాల అర్బన్, ఏప్రిల్ 23 : మంచిర్యాల జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా ఏ వీరయ్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు. 15న జరిగిన న్యాయమూర్తుల బదిలీల్లో బాగంగా ఇక్కడ పనిచేసిన బోయ శ్రీనివాసులు నారాయణపేట్ జిల్లాకు బదిలీ అయ్యారు. సికింద్రాబాద్ సిటీ ఫస్ట్ అడిషనల్ చీఫ్ జడ్జి వీరయ్యను నియమిస్తూ ఉన్నత న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసింది. పోలీసులు గౌరవ వందనం సమర్పించి, ఆహ్వానించారు. జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బండవరం జగన్, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది స్వాగతం పలికారు.

వాహనాలను జాగ్రత్తగా నడుపాలి

చెన్నూర్ టౌన్, ఏప్రిల్ 23 : వాహనాలను జాగ్రత్తగా నడుపాలని, మందుతాగి నడిపితే ప్రమాదాలు జరుగుతాయని జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు తెలిపారు. పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లో ఏసీపీ వెంకటేశ్వర్లు, పట్టణ సీఐ దేవేందర్ రావు, ఎస్ఐ సుబ్బారావు బృందం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించింది. డ్రోన్ కెమెరా సాయంతో పరిశీలించారు. పది బృందాలతో నిత్యం స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

సెక్షన్ కార్యాలయం ప్రారంభం

కన్నెపల్లి, ఏప్రిల్ 23 : భీమినిలో బుధవారం విద్యుత్ శాఖ సెక్షన్ కార్యాలయాన్ని సూపరింటెండెంట్ ఇంజినీర్ గంగాధర్ ప్రారంభించారు. నాయకునిపేట గ్రామంలో కొత్తగా ఏర్పాటు చేసిన 11కేవీకి వీసీబీని విజయవంతంగా చార్జ్ చేసినట్లు తెలిపారు. వేమనపల్లి సెక్షన్ పరిధి లక్ష్మీపూర్‌లో ఏర్పాటు చేసిన 11కేవీ ఫీడర్‌కు వీసీబీని విజయవంతంగా చార్జ్ చేశామన్నారు.

25న మినీ జాబ్ మేళా

మంచిర్యాల, (ఏసీసీ), ఏప్రిల్ 23 : జిల్లా కేంద్రంలోని మిమ్స్ డిగ్రీ కళాశాలలో ఈ నెల 25న మినీ జాబ్ మేళా నిర్వహిస్తున్నామని జిల్లా ఉపాధి శిక్షణాధికారి రవికృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలో 30 బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్, శ్రీ విజయ బయో ఫెర్టిలైజర్ కంపెనీలో 30 సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, 10 గ్రూప్ లీడర్స్, 10 టీమ్ మేనేజర్ పోస్టుల భర్తీ చేస్తాయని పేర్కొన్నారు. 18 నుంచి 30 ఏళ్లు, డిగ్రీ, బీఎస్సీ అగ్రికల్చర్ డిప్లమా, ఎంబీఏ తదితర అర్హత కలిగి ఉండాలని తెలిపారు. వివరాలకు 96661 55347, 96407 31731, 91103 68501 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR
ARB No. M/KA 834 of 2024
Between:-
M/s.Margadarsi Chit Fund Private Limited., Ramagundam. ...Disputant
AND
GADDAM MANI BABU & Others ...Opponents
NOTICE
To,
O-4 KALLU KAMALAKAR,
S/o. John,
R/o. H.No. 7-191,
Bagathsingh Nagar,
B-zone,
Ramakrishnapur,
Mancherial Dist.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above dispute is posted on **30-05-2025** for your appearance. On that day you have to appear in person at 10:30 A.M. before the Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
Sd/- **DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.**

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR
ARB No. M/KA 822 of 2024
Between:-
M/s.Margadarsi Chit Fund Private Limited., Ramagundam. ...Disputant
AND
PUNNAM RAJU & Others ...Opponents
NOTICE
To,
O-2 DURGAM SRINIVAS,
S/o.Bakkaiah,
R/o. H.No. 3-1/A,
Neklesia Colony,
CCC, Naspur,
Mancherial Dist.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above dispute is posted on **30-05-2025** for your appearance. On that day you have to appear in person at 10:30 A.M. before the Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
Sd/- **DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.**

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR
ARB No. M/KA 831 of 2024
Between:-
M/s.Margadarsi Chit Fund Private Limited., Ramagundam. ...Disputant
AND
BHUKYA DESAI & Others ...Opponents
NOTICE
To,
O-1 BHUKYA DESAI,
S/o.Rajya,
R/o. Qr.No.C-87,
Naspur Colony,
CCC, Naspur.
Mancherial Dist.
O-3 RATHOD GUNDE RAO,
S/o. Pandari,
R/o. Qr. No.C-83, Naspur Colony,
CCC, Naspur,
Mancherial Dist.
O-4 GOPAGANI RAMADAS,
S/o. Gattaiah, R/o. Qr.No.C-5,
SRP Colony,
Srirampur,
Mancherial Dist.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above dispute is posted on **30-05-2025** for your appearance. On that day you have to appear in person at 10:30 A.M. before the Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
Sd/- **DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.**

నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, ఏప్రిల్ 23 : నకిలీ పత్తి విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆసిఫాబాద్ ఎస్పీ శ్రీనివాస రావు బుధవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. గుర్తింపు పొందిన వ్యాపారవేత్తల నుంచి విత్తనాలు కొనుగోలు చేయాలని రైతులకు సూచించారు. వ్యవసాయ శాఖ అధికారుల సమన్వయంతో జిల్లాలో పత్తి విత్తనాలు అమ్మేవారిపై చర్యలు తీసుకుంటామని, ఎక్కడైనా నకిలీ పత్తి విత్తనాలు అమ్ముతూ కనపడితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కోరా రు. అలాగే సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తూ ఇతరులను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో ఇప్పటి వరకు రెండు కేసుల్లో 23 మందిని అదుపులో తీసుకున్నామని తెలిపారు. 30 యాక్టు అమలులో ఉందని వివరించారు.

పోచమ్మ విగ్రహాల ప్రతిష్ఠాపన

హాజీపూర్, ఏప్రిల్ 23 : మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ముల్కల్లలో నూతనంగా ప్రతిష్ఠాపించిన పెద్ద పోచమ్మ తల్లి ఆలయం, హాజీపూర్ మండలంలోని బుద్ధిపల్లి గ్రామంలో నిర్మించిన పోచమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపనలో మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు చేశారు. బుద్ధిపల్లి ఆలయానికి రూ.10 వేలు విరాళంగా అందజేశారు. ముల్కల్ల మాజీ సర్పంచ్ మంచాల శ్రీనివాస్, హాజీపూర్ మాజీ ఎంపీపీ మందపెల్లి శ్రీనివాస్, మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు, పడ్తన్‌పల్లి మాజీ సర్పంచ్ గొళ్ల శ్రీనివాస్, బుద్ధిపల్లి మాజీ ఎంపీటీసీ వెంకటేశ్ పాల్గొన్నారు.

సహకార బ్యాంకుల ద్వారా సేవలు

కాగజ్‌నగర్, ఏప్రిల్ 23 : సహకార బ్యాంకుల ద్వారా అన్ని రకాల సేవలు అందించేలా చర్యలు తీసుకుంటామని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా సహకార అధికారి రాథోడ్ బిక్కు స్పష్టం చేశారు. ప్రభుత్వం అంతర్జాతీయ సహకార సంవత్సరంగా 2025ను ప్రకటించిందంతో కాగజ్‌నగర్ పట్టణంలోని యూనివర్సల్ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్‌లో బుధవారం జిల్లా సహకార ఆడిట్ అధికారి షేక్ మహమూద్, బ్యాంక్ చైర్మన్ వినయ్ కుమార్, సీఈవో కేవీఎస్ఎన్ మూర్తి, బ్రాం